



2 లో

# దుమ్ము రేపుతున్న ఎరిక్షన్ కుమార్తె ప్రచారం

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 10 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 115

## ఎన్నికల వేళ వైసీపీలోకి వలసల హెూరు



- 3రోజుల నుంచి పూర్తిగా మారిన గిద్దలూరు రాజకీయం
- వెల్లుపల్లె గ్రామానికి చెందిన 30 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీ తీర్థం
- కొమ్మునూరు ఉప సర్పంచ్ కూడా





అగ్ని న్యూస్,గిద్దలూరు: 3రోజుల నుంచి గిద్దలూరు రాజకీయం పూర్తిగా మారింది.ఎన్నికల వేళ వైసీపీలోకి వలసల జోరు మొదలైంది. ఈ వలసలతో గిద్దలూరు వైసీపీలో నూతనోత్సాహం రావడంతో పాటుగా కొత్త మేనిఫెస్టో తర్వాత వైసీపీ గ్రాఫ్ మరింత పెరిగింది.మండలంలోని వెల్లుపల్లె గ్రామానికి చెందిన దాదాపు 30 కుటుంబాలు గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సమక్షంలో,గిద్దలూరు మండల వైసీపీ కన్వీనర్ పులి రామకృష్ణ రెడ్డి నాయకత్వంలో టీడీపీని వీడి వైసీపీ తీర్థం పూచ్చుకున్నాయి.పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి కుందూరు నాగార్జున రెడ్డి సాధారంగా ఆహ్వానించారు.మే 13న జరగబోవు ఎన్నికల్లో వైసీపీ గెలుపుకు కృషి చేస్తామని వారు అన్నారు.

### వైసీపీలో చేరిన టీడీపీ ఉప సర్పంచ్..

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సమక్షంలో గిద్దలూరు మండలం కొమ్మునూరు పంచాయతీ బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన టీడీపీ ఉప సర్పంచ్ వేమిరెడ్డి శివారెడ్డి,టీడీపీని వీడి వైసీపీలోకి చేరారు. వారికి కుందూరు నాగార్జున రెడ్డి వైసీపీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## ప్రజలకు రక్షకుడినే...భక్షకుడిని కాను..!








- సేవ కోసమే ఎమ్మెల్యే గిరి.. హెూదా కోసం కాదు
- కులం కాదు గుణం చేసి ఓటెయ్యండి
- ఎవ్వరిని ఇబ్బంది పెట్టె వ్యక్తిని కాదు
- ప్రచారం లో కొత్తపుంతలు తొక్కుతున్న అన్నా ప్రసంగాలు


(అగ్ని ప్రతినిధి, మార్కాపురం)

ప్రజల సొమ్ము దోచుకోవడానికి కానీ.... పెత్తనం చెలాయించడానికి కానీ... ఎక్కడా ఆస్కారం ఇవ్వకుండా... కేవలం ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే ముందుకు వెళ్తున్నానని మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి అన్నా రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆయన ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఇచ్చిన పదవి ద్వారా ప్రజల కోసం పనిచేయాలన్న లక్ష్యంతోనే ఇప్పటివరకు ముందుకు పోయానన్నారు.రాబోయే రోజుల్లో మార్కాపురం నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు ఇస్తే అదే విధానాన్ని ఖచ్చితంగా అవలంభిస్తానని చెప్పారు.ఈరోజు ప్రతిపక్ష టీడీపీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి,కులాన్నిచూసి ఓట్లు వెయ్యండి అంటున్నారు. నేను చెప్పేది మాత్రం కులాన్ని కాదు... గుణాన్ని చూసి ఓటేయ్యండి, అలోచించి వెయ్యండని అభ్యర్థిస్తున్నాను. నేను దోపిడీ దారుడిని కాదు... గ్రామాల్లో చిచ్చుపెట్టి రాజకీయ పబ్బం గడుపుకునే వ్యక్తిని కాదు... తప్పుడు కేసులు పెట్టె వ్యక్తిని కాదు... లంచాలు తీసుకోను... ప్రజల సొమ్ము కాపాడుతాను... ప్రజలకు రక్షణగా ఉంటానే తప్ప...– తప్పుడు విధానాలకు పాల్పడే వ్యక్తిని కాదు....బేరీజు వేసుకొండన్నారు. అవతలి వారికీ... అన్నా రాంబాబు ఎలాంటి వ్యక్తి బేరీజు వేసుకొని ఆశీర్వదించి ఆశీస్సులు అందించి మీకు సేవ చేసుకునే అవకాశం కల్పించండి అని అభ్యర్థించారు. రానున్న ఎన్నికల్లో మార్కాపురం నియోజకవర్గ ప్రజలు తమ 2 లో

## కమిట్మెంట్ ఉన్న నాయకులు చెవిరెడ్డి.. తాటిపర్తి..!

### - ఎంపీగా చెవిరెడ్డి ,ఎమ్మెల్యేగా తాటిపర్తి గెలుపు పక్కా..!!





అగ్నిన్యూస్, యర్రగొండపాలెం: చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి నియోజకవర్గంలో వరుస విజయాలతో తిరుగులేని నేతగా చలామణి అవుతున్న నాయకుడు అంతేకాదు నియోజకవర్గ ప్రజలకు విధేయుడుగా, కార్యకర్తలకు నైతికంగా , ఆర్థికంగా అండగా నిలిచినా వ్యక్తిత్వం గల నాయకుడు చెవిరెడ్డి ...మరొకరు తాటిపర్తి చంద్రశేఖర్ ఎమ్మెల్యేగా మొదటిసారి పోటీ చేస్తున్నా ... కొండేపి నియోజకవర్గం లో 10 సంవత్సరాల పాటు వైసిపి కార్యకర్తగా పార్టీ అభ్యున్నతికి కృషి చేశారు. నియోజకవర్గంలో ఆయనకు సపరేట్ క్రేజ్ ఉంది.ఆయన చరిష్మాతో సింగరాయకొండ మేజర్ పంచాయితీలో ఆయన వదినమ్మ ను సర్పంచిగా పోటీ చేయించి రాష్ట్రంలోనే 2 వ అత్యధిక మెజార్టీ సాధించిన ఘనత 2 లో

## నాన్న కు ఒక్క అవకాశం ఇవ్వండి

### - కందుల కుమార్తె నందిని రెడ్డి




అగ్ని న్యూస్, పొదిలి: తె దే పా గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు అని,మా నాన్న కందుల నారాయణరెడ్డి కి ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామని కందుల నందిని రెడ్డి తెలిపారు. పొదిలి మండలంలోని కంబాలపాడు గ్రామం లోని ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారం మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి కుమార్తె కందుల నందిని రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్కాపురం జిల్లా కావాలన్నా, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావాలన్నా ఎన్డీఏ ప్రభుత్వం తోనే సాధ్యమని తెలిపారు. సైకో జగన్ ని 2 లో

## దుమ్ము రేపుతున్న ఎరిక్షన్ కుమార్తె ప్రచారం

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేయాలని గూడూరి ఎరిక్షన్ బాబు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో టిడిపి విజయభావుట ఎగుర వెయ్యాలని దృఢ నిశ్చయంతో ఉన్నారు.జిల్లాలోనే ఎర్ర గొండపాలెం నియోజకవర్గంప్రత్యేకమైన నియోజకవర్గం. మరికొద్ది రోజుల్లో అసెంబ్లీ పోలింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తోన్న గూడూరి ఎరిక్షన్ బాబు రాజకీయ చేరికలు, నాయకులతో సమావేశాలతో బిజీగా గడుపుతున్న నేపథ్యంలో ఆయన కుమార్తె గూడూరి చెల్సియా ప్రచార పగ్గాలు చేపట్టింది.ఉన్నత చదువులు చదువుతున్న ఆమె ప్రచారం అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది.చక్కటి వాగ్ధాటితో, తండ్రి ని మించిన తనయగా గుర్తింపు తెచ్చుకుంది.గూడూరి ఎరిక్షన్ బాబు విజయం కోసం ఇంటింటా ప్రచారంలో పాల్గొంటున్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పుల్లలచెరువు మండలంలోని శతకోడు గ్రామం ప్రచారంలో పసుపు పండుగలా హెూరెత్తిన మహిళా ప్రభంజనంతో శివతాండవం చేసింది అని చెప్పుకోవచ్చును.గూడూరి చెల్సియా రాకతో దద్దరిల్లిన శతకోడు జన ప్రభంజనంలా మారింది.భారీగా మహిళలు హాజరవడంతో రోడ్లు పసుపు మయమయ్యాయి. హారతులు పూల వర్షంతో ఎరిక్షన్ బాబు కుమార్తె డాక్టర్ గూడూరి చెల్సియా , టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ మన్నే రవీంద్ర , ఆయన కోడలు మన్నె రాధిక కి ఘన స్వాగతం పలికారు ప్రజలు. తెలుగుదేశం పార్టీ అంటేనే అభివృద్ధి, సంక్షేమానికి నిదర్శనమని, శతకోడు గ్రామ ప్రజల ఉత్సాహం చూస్తుంటే విజయం సాధించినట్లుగా అనిపిస్తుందని తెలిపారు. 5 సంవత్సరాల వైసిపి ప్రభుత్వం లో యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఒక్క అభివృద్ధి అయినా జరిగిందా అని ప్రశ్నించారు. టీడీపీ అధికారంలోకి రాగానే ముటుకుల సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుకు నీరందించి ఈ ప్రాంతం ప్రజలకు తాగు, సాగునీరు కష్టం లేకుండా చేస్తామని ఆమె తెలియజేశారు. ఒక్కసారి ఎరిక్షన్ బాబు పైన నమ్మకంతో ఒక్క అవకాశం ఇవ్వమని అభివృద్ధి చేసి చూపించుకుందామని, మన పిల్లల భవిష్యత్తు మార్చుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## ప్రజలకు రక్షకుడినే...భక్షకుడిని కాను..!

మొదటి పేజీ తరువాయి

అమూల్యమైన రెండు ఓట్లను అన్నా రాంబాబుకి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కివేసి వేయించాలని కోరారు.ఈనెల 13న జరిగే ఎన్నికల్లో మీరంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అన్నా రాంబాబు ప్రసంగాలు ప్రజల్లోఆసక్తి చూపుతున్నారు. ప్రజల ఆస్తులను కాపాడటం కోసం కృషి చేస్తానని అనడం,కులం కావాలో గుణం కావాలో తేల్చుకోండి అనడం గమనించాల్సిన అంశం.నేను మంచోడిని అయితేనే నాకు అవకాశం ఇవ్వండి అని ఆయన ప్రజలకు చేస్తున్న విజ్ఞప్తులు పని చేస్తున్నట్లు తెలుస్తోంది.

## కమిట్మెంట్ ఉన్న నాయకులు చెవిరెడ్డి.. తాటిపర్తి..!

ఆయనకే దక్కుతుంది. నాయకుడు అనే వాడు ఎప్పుడు ప్రజలతో మమేకం కావాలి. ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ ముందుకు వెళ్లాలి. ఇలాంటి లక్షణాలు పుష్కలంగా వైసిపి ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, యర్రగొండ పాలెం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ లకు ఉన్నాయని సామాన్య ప్రజలు, కార్యకర్తలు అంటున్నారు. ఎవరు ఫోన్ చేసినా.. నేరుగా స్పందించి ముందు సహాయం చేయడం వారిద్దరికే సాధ్యమని కార్యకర్తలు చెబుతున్నారు.అడిగిన ప్రతి పని సాధ్యం కాకపోవచ్చు కానీ.. తన మాట సాయం చేసి.. నేనున్నానని భరోసా ఇచ్చి.. ఆపదలో ఉన్నవారికి కొండంత అండగా నిలుస్తాన్నారు. అందుకే వారిద్దరు ఎక్కడికి వెళ్ళినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.ఒక కమిట్మెంట్.. ఒక స్ఫూర్తి,ఒక సిద్ధాంతం ఉన్న నాయకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కికేటాయించిన 2 గుర్తుపై, అలాగే తాటిపర్తి చంద్రశేఖర్ కేటాయించిన 4 గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిన బాధ్యత మన అందరిదీ అని నియోజకవర్గ ప్రజలు అనుకుంటు న్నారు.నియోజకవర్గ దాహార్తి తీర్చుతున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్ లాంటి కమిట్మెంట్ ఉన్న నాయకులను మేము చూడలేదని , మేము రుణపడి ఉంటామని హామీ ఇచ్చారు.

## నాన్న కు ఒక్క అవకాశం ఇవ్వండి

మొదటి పేజీ తరువాయి

ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయని సైకిల్ ప్రభుత్వాన్ని గెలిపించి నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రి చేసుకొని మార్కాపురం నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేద్దామని సూచించారు.ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కందుల నారాయణ రెడ్డిని, ఒంగోలు పార్లమెంట్ కూటమి ఉమ్మడి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో పొదిలి మండలం తెలుగుదేశం నాయకులు కంబాలపాడు పంచాయతీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెం మండల వైసీపీ కి షాక్

### - 10 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం:మండలంలోని మొగుళ్లపల్లి పంచాయతీ రేగుమానిపల్లి గ్రామానికి చెందిన మాజీ సొసైటీ త్రిసభ్య కమిటీ మెంబర్ కన్నసాని రమణారెడ్డి తో సహా 10 వైసీపీ కుటుంబాలు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు, మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు సమక్షంలో టిడిపి లో చేరారు.వారికి ఎరిక్షన్ బాబు, పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో తగిన గౌరవం కల్పిస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎన్డీయే కూటమి ఆలోచన ప్రజల మనస్సులోనే లేదు

### - వైసీపీ మైనార్టీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్

అగ్ని న్యూస్, మార్కాపురం: వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఈ సారి ఎన్నికలు ఏపీలో జరగనున్నాయని వైసీపీ మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ వెల్లడించారు. ఫ్యాన్ ప్రభంజనం ముందు సైకిల్, గ్లాస్, కమలం కొట్టుకొని పోకతప్పదని ఆయన జోస్యం చెప్పారు. ఒంగోలు లోక్ సభ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థి అన్న రాంబాబు ల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థుల విజయం ఇప్పటికే ఖాయమై పోయిందని, భారీ మెజార్టీపైనే తప్ప ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. వైసీపీ అభ్యర్థులకు ఓటేయాలని కోరుతూ ఆయన మార్కాపురం పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఎన్డీయే కూటమితో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ ఏకమైై వస్తే సింహం సింగిల్ గా వస్తుందన్నట్లుగా సీఎం జగన్ ఒంటరిగా పోరాటంలోకి దిగారన్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ గురించి తప్పా ఎన్డీయే ఆలోచన ప్రజలలో ఏ మాత్రం లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వాస్తవం ఎన్నికల ఫలితాలలో తేలిపోతుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు. ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యేగా అన్నా రాంబాబు గెలుపును ఏవరూ ఆపలేరని, వారి విజయాన్ని ఎన్డీయే కూటమి అభ్యర్థులు చూడటం తప్పా ఏమీ చేయలేరని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు.

# నా గెలుపు మీ బాధ్యత

- గిద్దలూరు అభివృద్ధి నా బాధ్యత
- ఎన్నికల ప్రచారంలో వైసీపీ అభ్యర్థి నాగార్జున రెడ్డి



అగ్ని న్యూస్,గిద్దలూరు:నా గెలుపు మీ బాధ్యత, గిద్దలూరు అభివృద్ధి నా బాధ్యత అని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కే పి నాగార్జున రెడ్డి ప్రజలకు భరోసా కల్పించారు. నియోజకవర్గం గిద్దలూరు మండలం కొత్తపల్లి గ్రామం ఉయ్యాలవాడ గ్రామాలలో వైయస్సార్సీపి ఇంటింటి ప్రచారంలో భాగంగా గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డికి రెండు గ్రామాల ప్రజలు డప్పులతో స్వాగతం పలికారు నేను మీ వాడిని, మీ బిడ్డగా మీ గడపగడపకు వచ్చాను ఫ్యాను గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించండి అని ఓటర్లను అభ్యర్థించారు. ఫ్యాను గుర్తుపై ఒక ఓటు నాకు అంటే మీ కుందురు నాగార్జున రెడ్డి కి, ఇంకొక ఓటు ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి మా ఇద్దరికీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి మమ్మల్ని అత్యధిక మెజారిటీతో గెలిపించి తద్వారా జగనన్న ను రెండవసారి సీఎంగా చేసుకుందామని మన గిద్దలూరును అభివృద్ధి పథంలో నడిపించుకుందామని ప్రజలను కోరారు.

# యర్రగొండపాలెం లో మొదటిసారిగా టిడిపి జెండా ఎగుర వేద్దాం

- గూడూరి ఎరిక్షన్ బాబు



అగ్ని న్యూస్,దోర్నాల: కూటమి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషిచేసి యర్రగొండపాలెం లో మొదటిసారిగా టిడిపి జెండా ఎగురవేద్దామని ఎర్రగొండపాలెం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరీక్షన్ బాబు తెలిపారు. పట్టణంలోని లహరి ఫంక్షన్ హాల్ లో యర్రగొండపాలెం నియోజకవర్గ జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో యర్రగొండపాలెం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో టిడిపి కూటమి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి మెలిసి పనిచేసి తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేయాలని తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఉన్న టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలందరూ ఒక కుటుంబంలా ముందుకెళదామని తెలిపారు. ఏ అవసరం ఉన్నా ఎరిక్షన్ బాబు అనే వ్యక్తి అందరికీ ముందు ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకట్టుకుంటున్న తాటిపర్తి సతీమణి భాగ్య సీమ చౌదరి ప్రచారం





అగ్ని న్యూస్, పెద్దారవీడు: వైసీపీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సతీమణి భాగ్య సీమ చౌదరి ఎన్నికల ప్రచారం నియోజకవర్గ ప్రజలను ఆకట్టుకుంటోంది. పెద్దారవీడు మండలం లో ఏ గ్రామానికి ప్రచారానికి వెళ్లిన జగనన్న పై ఉన్న నమ్మకంతో బ్రహ్మరథం పడుతున్నారని నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాడిపత్రి చంద్రశేఖర్ భార్య భాగ్యసీమ చౌదరి అన్నారు. గురువారం పెద్దారవీడు మండలం తంగిరాల పల్లి, కంభంపాడు పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆమెను వైసిపి మండల వైస్ కన్వీనర్ తోకల ఆవుల యాదవ్, సర్పంచ్ తోకల మల్లేశ్వరి యాదవ్ ఆమెను ఘనంగా సన్మానించారు. నియోజకవర్గము మంతటా జోరుగా ఫ్యాన్ గాలి వీస్తుందని... రానున్న ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడం తథ్యమని భాగ్యసీమా చౌదరి పేర్కొన్నారు. చంద్రబాబు మాయ మాటలు... నమ్మి ప్రజలు గతంలో మొసపోయారని... మళ్లీ బూటకపు హామీలతో అన్నీ జెండాలతో కూటమి కట్టి మళ్ళీ ప్రజలను మోసగించేందుకు మళ్లీ వస్తున్నాడని ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని చంద్రశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకి మేలు చేకూర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. విజ్ఞత గల ప్రజలు విశాల రాష్ట్ర ప్రయోజనాల కోసం మళ్లీ మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేస్తారన్నారు. ఈ సందర్భంగా ఆమె గడప గగపకు తిరుగుతు ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని, వైఎస్. జగన్మోహన్ రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రి చెయ్యాలని,ఎంపీ అభ్యర్ది చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి ఒక ఓటు,తనకు ఒక ఓటు వేయాలని ఓటర్లను తాటిపర్తి చంద్రశేఖర్ అభ్యర్దిస్తున్నారు. ఈ కార్యక్రమం లో జెడ్పిటిసి ఏరువా చలమారెడ్డి, మండల కన్వీనర్ పాలి రెడ్డి కృష్ణారెడ్డి , ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య, తాటిపర్తి సహాయకుడు కోటి, వల్లెల ఈశ్వర్ రెడ్డి, మెట్టు భాస్కర్ రెడ్డి, గ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయుడు పల్లె కు చెందిన 10 కుటుంబాలు

- మాజీ ఎంపీటీసీ ఇర్మియా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



అగ్ని న్యూస్,మార్కాపురం: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇండియా కూటమి మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్ మండల పరిధిలోని నాయుడు పల్లె గ్రామంలో విస్తృత పర్యటన చేశారు. నాయుడుపల్లెకి చెందిన మాజీ ఎంపీటీసీ ఇర్మియా ఆధ్వర్యంలో 10 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారందరికీ ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తన గెలుపుకు శాయశక్తుల కృషి చేయాలని కోరారు. ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనేఅన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయని, ఒక్క అవకాశం ఇస్తే మార్కాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు ఒక ఓటు, ఎంపీ అభ్యర్థి ఈద సుధాకర్ రెడ్డి కి మరొక ఓటు వేసి నిండు మనస్సు తో ఆశీర్వదించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇండియా కూటమి నాయకులు, మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఏలూరి ని కలసిన ఎన్నారై టిడిపి ప్రతినిధులు

## - ఎన్ఆర్ఐ టిడిపి పోస్టర్ ను ఆవిష్కరించిన ఏలూరి సాంబశివరావు, శాసనాల






అగ్ని న్యూస్, ఒంగోలు: తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నారై తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో విస్తృతంగా ప్రచారం చేపట్టింది. అందులో భాగంగా ఏలూరి సాంబశివరావు మార్టూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్నారై టీడీపీ ప్రతినిధులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏలూరి సాంబశివరావు, శాసనాల వీరబ్రహ్మం ఎన్నారై టిడిపి విభాగం పోస్టర్ను ఆవిష్కరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని యువతకు విదేశాలలో రాబోయే ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల అవకాశం కల్పిస్తామని ఈ సందర్భంగా ఎన్నారై టిడిపి సభ్యులు హామీ ఇచ్చారు. టిడిపి అభ్యర్థి ఏలూరి సాంబశివరావు గెలుపును ఎన్నారై ప్రతినిధులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై టీడీపీ దాసరి రమేష్ బాబు, జిల్లా కార్యాలయ కార్యదర్శి, రాష్ట్ర టిడిపి ట్రైనర్ డాక్టర్ పసుపులేటి పాపారావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, ఎస్సీ సెల్ నాయకులు సుందరరావు, వివిధ గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా

## - కాంగ్రెస్ అభ్యర్థి బూదాల అజితారావు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: ఇప్పటికి నియోజకవర్గంలో పలువురికి అవకాశం కల్పించి ఉన్నారని ఒక్కసారి తనకు అవకాశం కల్పిస్తే గెలిపిస్తే అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానని కాంగ్రెస్ అభ్యర్థి బూదాల అజితారావు అన్నారు. నియోజకవర్గంలో ఆమె సుడిగాలి పర్యటన చేపడుతున్నారు. నియోజకవర్గంలోని 5 మండలాలలోని అన్ని పంచాయతీలు సందర్శించి ఉన్నారు. ప్రచారంలో భాగంగా మండలంలోని మొగుళ్ళపల్లి కాశికుంట తండా, పుల్లలచెరువు మండలాల్లో పర్యటించారు. గతంలో ఆమెకు నియోజకవర్గంలో పూర్తిస్థాయి పరిచయాలు ఉండటంతో ఆమె పర్యటనకు విశేష స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా ఆమె కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేపడుతున్నారు. రెండు పార్టీలు రాష్ట్రానికి శని గ్రహం వలె మారాయని ఆమె తెలియజేస్తున్నారు . ప్రత్యేక హోదా కోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తుంటే వారికి మద్దతు తెలియజేయవద్దని ఆమె కోరుతున్నారు . రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలన్నా రాష్ట్ర ప్రభుత్వం తిరిగి అభివృద్ధి పథంలో నడవాలన్న అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆమె తెలియజేస్తున్నారు.రాష్ట్రంలో అన్ని పార్టీలు మతతత్వ పార్టీలకు కొమ్ముకాస్తున్న విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకోవాలని ఆమె అన్నారు. రాజధాని లేని మన ఏపీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్తో మాత్రమే సాధ్యమంటున్నారు.మే 13న జరగనున్న ఎన్నికలలో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలియజేయాలని ఆమె కోరుతున్నారు. ఈ సందర్భంగా పార్టీలో పలువురు చేరారు. వారికి కండువాలు కప్పి ఆమె పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రవీణ్, రువ్వల శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు చౌదరి తదితరులు పాల్గొన్నారు







అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy